TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 174   ఆదివారం 16-02-2025   పేజీలు : 06   వెల : 05/-

## నీటిపారుదల రంగం పారదర్శకంగా ఉండాలి

### ప్రాజెక్ట్ ల పురోగతి పై పర్యవేక్షణ పెంచాలి

- మైక్రో ఇరిగేషన్ అమలు తీరుపై జాతీయ స్థాయిలో గణాంకాలతో సహా ప్రదర్శన
- ప్రాజెక్ట్ ల పూడిక తీత పై ఇతర రాష్ట్రలకు దిశా-నిర్దేశం
- ఎస్.ఎల్.బి.సి,డిండి,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ల పురోగతి పై సమీక్ష
- పనుల ఆలస్యం చేస్తే సహించేది లేదు
- తెలంగాణా రాష్ట్రంలో నీటి నిల్వల పెంపుపై ప్రత్యేక దృష్టి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 15:** తెలంగాణ నీటిపారుదల శాఖా పారదర్శకంగా పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ప్రాజెక్ట్ ల పురోగతి పై పర్యవేక్షణ పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన నీటిపారుదల శాఖాధికారులకు సూచించారు. నిర్దేశించిన పనులలో ఆలసత్వం చూపిస్తే సహించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను సున్నితంగా విమర్శించారు.ఈ నెల 18,19 తేదీలలో రాజస్థాన్ లో జరగనున్న అఖిల భారత నీటిపారుదల మంత్రుల సదస్సుతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎస్.ఎల్.బి.సి,డిండి లతో పాటు వివిధ ఎత్తిపోతల పథకాల పురోగతి తో పాటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై శనివారం రోజున జలసౌధ లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్యా దాస్ నాధ్,ఇ. ఎన్.సి అనిల్ కుమార్ సి.ఇ లు కే. శ్రీనివాస్, అజయ్ కుమార్,రమేష్ బాబు,శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజస్థాన్ లో జరగనున్న జాతీయ స్థాయి నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో రాష్ట్రం నీటిపారుదల రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు,డిజిటల్ మానిటరింగ్ తో పాటు ఆధునిక నీటి నిర్వహణ పై అనుసరిస్తున్న విధానాలపై సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు.అంతే కాకుంటా మైక్రో ఇరిగేషన్ అమలు తీరుపై జాతీయ స్థాయిలో గణాంకాలతో ప్రదర్శించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. ప్రాజెక్ట్ లలో పూడిక తీత ఇతర రాష్ట్రాలకు మార్గదర్శనం అయ్యేలా దిశా-నిర్దేశం చేసునున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన నీటి పాలన విధానాలు, తక్కువ వ్యయంతో అధిక ఆయకట్టు విస్తరణ, ఇంకా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడం వంటి అంశాలపై ప్రధానంగా ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో గరిష్ట ఆయకట్టును విస్తరించడంపై కట్టుబడి ఉందని ఆయనస్పష్టం చేశారు. తక్కువ పెట్టుబడితో అధిక నీటి పారుదల ప్రయోజనాలను అందించగల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆయన ఆదేశించారు. మునుపటి ప్రభుత్వం అధిక ఖర్చు చేసినా పరిమిత ఫలితాలనే సాధించిందని ఆయన గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడం ద్వారా అదనంగా 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుందని ఆయన వివరించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కాల్వ, దిండీ, పాలమూరు-రంగారెడ్డి, దేవాదుల, ఇంకా పలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులు సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కఠినమైన గడువులు విధించాలని, ఎందుకంటే ఈ ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు సాగునీరు అందించడం సులభతరమౌతుందన్నారు. అదే విధంగా, నీటి పారుదల పనుల పర్యవేక్షణను మరింత మెరుగుపరచి, పారదర్శకత, సమర్థత పెంచాల్సిన అవసరం ఉందని, పనుల ఆలస్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లో నిర్వహించనున్న జాతీయ సదస్సు రాష్ట్రాల నీటి పారుదల మంత్రులను, కేంద్ర ప్రభుత్వ విధానకర్తలను, నీటి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురానుందన్నారు. ఈ సదస్సులో నీటి పాలనను బలోపేతం చేయడం, నీటి నిల్వలను మెరుగుపరచడం, నీటి పారుదల సామర్థ్యాన్ని పెంచడం వంటి ముఖ్య అంశాలపై చర్చలు జరుగనున్నాయన్నారు. తెలంగాణ ఈ సదస్సులో నీటి పారుదల రంగంలో తీసుకున్న సంస్కరణలు, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, ఆధునిక నీటి నిర్వహణ విధానాలను ప్రదర్శించనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో తెలంగాణలో నీటి నిల్వలను పెంచడం గురించి ప్రత్యేక చర్చ జరిగింది. ఆనకట్టల సమర్థవంతమైన నిర్వహణ, నదుల అనుసంధానం, భూగర్భజల భద్రత విధానాలు భవిష్యత్తులో నీటి భద్రతను పెంచడంలో కీలకమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో ప్రధాన ఆనకట్టల వినియోగంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ తీరును వివరించే సమాచారాన్ని కూడా అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నీటి వినియోగ సామర్థ్యం గురించి మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. రైతులు నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు మైక్రో-ఇరిగేషన్ (డ్రిప్ ఉ స్ప్రింక్లర్) విధానాలను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు అమలైన మైక్రో-ఇరిగేషన్ పద్ధతుల గణాంకాలను సేకరించి, వాటిని జాతీయ సదస్సులో ప్రదర్శించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అదనంగా, తెలంగాణ ప్రభుత్వం నదుల పరిరక్షణ, వరద మైదానాల నిర్వహణ, అవక్షేపణ నియంత్రణ లో తీసుకుంటున్న చర్యలను జాతీయ వేదికపై వివరించాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పూడిక తీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇతర రాష్ట్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచే విధంగా వాటిని వివరించాలనీ ఆయన ఆదేశించారు. సదస్సు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను మంత్రి జారీ చేశారు. తెలంగాణ ప్రదర్శనను గణాంకాలతో, దృశ్యరూపాలతో, విజయవంతమైన కేస్ స్టడీలతో పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర సహాయం, నిధుల పెంపుదలకు, రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టులకు మరింత సహకారం పొందేందుకు ఈ సమావేశం కీలకంగా మారనుందని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తక్కువ వ్యయంతో గరిష్ట సాగునీటిని అందించడంపై దృష్టి సారిస్తూ, సమర్థవంతమైన నీటి వనరుల నిర్వహణకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ జాతీయ సదస్సులో తెలంగాణ నీటి పారుదల వ్యూహాన్ని దేశవ్యాప్తంగా ప్రదర్శించేందుకు గొప్ప వేదిక కానున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా బంజారా సంత్ సేవాలాల్ జయంతోత్సవాలు

- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క
- గిరిజన సాంస్కృతిక మూలాలను కాపాడుకోవాలని పిలుపు

**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 15:**బంజారా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో ఉన్న సేవాలాల్ బంజారా భవన్లో ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన భోగ్ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని భోగ కుండ్ లో నెయ్యి, పవిత్ర ద్రవ్యాలు సమర్పించి, సేవాలాల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఉత్సవాలకు విచ్చేసిన వేలాది మంది లంబాడీ గిరిజన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలకు అతిథులుగా విచ్చేసిన మంత్రివర్యులు భట్టి విక్రమార్క, డా. ధనసరి అనసూయ సీతక్క, ఎంపీలు బలరాం నాయక్, అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, విప్ రాంచందర్, ప్రజా ప్రతినిధులు రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, కార్పొరేటర్ విజయారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులను గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా. ఎ. శరత్ గారి ఆధ్వర్యంలో అధికారులు, లంబాడీ కళాకారుల



బృందాలు కళా ప్రదర్శనలతో ఆహ్వానించారు. అందరూ సేవాలాల్ విగ్రహం ముందు నంగారాలను మోగించి, భోగ్ సమర్పించి పూలు అర్పించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ సేవాలాల్ చరిత్రను భావితరాలకు అందించడమే ఆ మహానుభావునికి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. గిరిజన సాంస్కృతిక మూలాలను కనీసం సందర్భోచితంగానైనా ప్రదర్శించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజనులు తమ ఇళ్ళల్లోనైనా తమ తమ మాతృ భాషలను మాట్లాడుతూ తమ తమ అస్తిత్వాలను కాపాడుకోవాలన్నారు. గిరిజన సమాజ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వక్తలు ప్రస్తావించినట్లుగా వచ్చే సంవత్సరం ఎల్బీ స్టేడియం వంటి విశాలమైన స్థలంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించే అంశం, భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో బంజారా భాషను చేర్చే అంశం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి సానుకూల నిర్ణయాలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా బంజారా గురువులు, బంజారా గాయని రోహిణి, క్రికెటర్ కావ్యశ్రీ, పర్వతారోహకులు మోతె రాందాస్, భూక్యా యశ్వంత్, ఎంబ్రాయిడరీ కళాకారుడు బని నవీన్ లను సన్మానించారు.కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డా.ఎ.శరత్ అధ్యక్షత వహించారు. గిరిజన తెగల జాతీయ సంఘం సభ్యులు శ్రీ హుస్సేన్ నాయక్, ట్రైకార్ చైర్మన్ శ్రీ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపీ వి. హన్మంతరావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బంజారా కళాకారులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, బంజారా సంఘాల సభ్యులు, వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి, టిసిఆర్ %ఉ% టీఐ సంచాలకులు డా.వి. సముజ్వల, చీఫ్ ఇంజనీర్ శ్రీ శంకర్, జీసీసీ జీఎం శ్రీ వి. సీతారామ్, ట్రైకార్ జీఎం శ్రీ శంకర్ రావు, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

### ఖమ్మంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**ఖమ్మం:** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.శనివారం నాడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే... ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు ? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం



బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు. గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తెల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాంఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు.ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించిన బీఆర్ఎస్ కార్యకర్త లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో శనివారం నాడు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# భారత్‌కు ఎఫ్35 యుద్ధ విమానాలు



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచి భారతదేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత్ అమెరికాల మధ్య వాణిజ్య, దౌత్య సంబందాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు వీరి చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఆ తరువాత వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత దేశ ఇంధన భద్రతను నిర్ధారించడానికి, చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి పెడతామని ప్రధాని మోడీ అన్నారు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్షం " అని మోడీ తెలిపారు. ఈమేరకు పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందం అతి త్వరలో వస్తుందని ఆశిస్తున్నారు.

# బ్రిక్స్ దేశాలకు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్ :** బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్‌కు దూరం కావాలని ప్రయత్నిస్తే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ కావడానికి కొన్ని గంటలు ముందే ట్రంప్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. బ్రిక్స్ దేశాలపై ట్రంప్ విధానం గురించి ఓ విలేకరి ప్రశ్నించగా ఆయన ఈ విధంగా బదులిచ్చారు. డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించడానికి ఉమ్మడి కరెన్సీని తీసుకురాడానికి బ్రిక్స్ దేశాలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు. గత ఏడాది అక్టోబరులో రష్యాలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగినప్పుడు ఉమ్మడి కరెన్సీ రూపొందించడంపై దృష్టి సారించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ పిలుపునిచ్చారు. అయితే అట్లాంటిక్ కౌన్సిల్‌కు చెందిన జియో ఎకనామిక్స్ సెంటర్ గత సంవత్సరం చేసిన అధ్యయనంలో బ్రిక్స్ దేశాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా డాలర్‌పై ప్రపంచ దేశాలు ఆధారపడటాన్నిపూర్తిగా తగ్గించలేవని వెల్లడించింది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ సభ్యులు డాలర్‌కు బదులు మరో కరెన్సీని తీసుకొస్తే ఆ దేశాలపై 100 శాతం సుంకం విధిస్తానని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు చేశారు.

# పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

## 11 మంది కార్మికులు మృతి..?

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి పేలుడు సంభవించింది. బొగ్గు గని కార్మికులు వెళ్తున్న వాహనం లక్ష్యంగా బాంబు పేలుడు జరగడంతో 11 మంది మరణించారు. ఇంతకు ముందు కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని హర్నైలో ఈ పేలుడు సంభవించింది. బొగ్గు గని కార్మికులతో వెళ్తున్న పికప్ వాహనంపై పేలుడు పదార్థంతో దాడి చేశారు. ఈ దాడిలో 11 మంది వెంటనే మరణించారు. 6 మంది గాయపడ్డారు వారిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. రిమోట్‌తో పనిచేసే పరికరంతో పేలుడు జరిపినట్లు తెలుస్తోందని, ఏ గ్రూపు దాడికి పాల్పడిందో తెలియాల్సి ఉందని ఓ అధికారి తెలిపారు. బాంబు పేలుడు సంభవించినప్పుడు ట్రక్కులో 17 మంది మైనింగ్ కార్మికులు ప్రయాణిస్తున్నారని ఏరియా డిప్యూటీ కమిషనర్ హజ్రత్ వలీ అగా తెలిపారు. క్షతగాత్రులలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక ఆస్పత్రికి చెందిన వైద్యుడు తెలిపారు. ఖనిజ సంపద కలిగిన ఓ ప్రాంతం బలూచిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో ఉంది. ఇక్కడ దశాబ్దాలుగా వేర్పాటువాద జాతి బలూచ్ గ్రూపుల తిరుగుబాటు ఉంది. ఈ ప్రాంతంలో ఇస్లామిక్ ఉగ్రవాదులు కూడా చురుకుగా ఉన్నారు. బలూచిస్థాన్‌లో ఇది మొదటి ఘటన కాదు. ఇటీవలి కాలంలో అక్కడ హింసాత్మక ఘటనలు ఎక్కువయ్యాయి. ఈరోజు కూడా బన్నూలో సెక్యూరిటీ కాన్వాయ్ దగ్గర జరిగిన పేలుడులో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. మంగళ్ మేళా ప్రాంతానికి సమీపంలోని డోమెల్ పోలీస్ స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని ఉగ్రవాదులు రోడ్డు పక్కన బాంబులు అమర్చి పేలుడు సంభవించేలా చేశారు. ఘటన జరిగిన వెంటనే భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. అయితే ఇప్పటివరకు ఏ ఉగ్రవాదిని పట్టుకోలేదు.



# "నా బిడ్డకు తండ్రి మస్క్"..

## యాష్లీ సెయింట్ క్లెయిర్ ఎవరు ?



నా బిడ్డకు తండ్రి అపర కుబేరుడు ఎలాన్ మస్క్" అని అమెరికా రచయిత్రి యాష్లీ సెయింట్ క్లెయిర్ ప్రకటించారు. ఈమేరకు ఆమె 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. "నేను ఐదు నెలల కిందట ఒక బిడ్డకు జన్మనిచ్చాను. నా బిడ్డకు తండ్రి ఎలాన్ మస్క్. నా బిడ్డ గోప్యత, భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇంతకుముందు ఈ విషయాన్ని వెల్లడించలేదు. అయినా కొన్ని మీడియా సంస్థలు ఆ విషయాన్ని బయటపెట్టాలని ప్రయత్నించాయి. అందుకే ఇప్పుడు నేనే ఆ విషయంపై క్లారిటీ ఇస్తున్నా. మా సంతానం సురక్షిత వాతావరణంలో జీవించాలని నేను కోరుకుంటున్నాను. మా గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని కోరుతున్నా" అని యాష్లీ సెయింట్ క్లెయిర్ విన్నవించారు. ఎక్స్ (ట్విట్టర్) సోషల్ మీడియా కంపెనీ ఎలాన్ మస్క్‌దే. ఎక్స్‌లో నిత్యం యాక్టివ్‌గా ఉండే మస్క్, ఇప్పటిదాకా యాష్లీ సెయింట్ క్లెయిర్ పోస్ట్‌పై స్పందించలేదు. యాష్లీ సెయింట్ క్లెయిర్ ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగా ప్రచారం చేశారు. ఈమె రచయిత. అమెరికాలోని ప్రముఖ పత్రికలకు రాజకీయ అంశాలపై కాలమ్స్ రాస్తుంటారు. యాష్లీ ఏడాది క్రితం అమెరికాలోని మాన్ హాట్టన్‌లో ఉన్న ఒక లగ్జరీ అపార్ట్‌మెంటులో అద్దెకు దిగారు. దాని అద్దె నెలకు రూ.13 లక్షలు. ఈ అపార్ట్‌మెంటులో మొట్టమొదటి టెస్లా సైబర్ ట్రక్ కొన్నది ఎవరో కాదు..యాష్లీ సెయింట్ క్లెయిర్ . బహుశా దాన్ని ఎలాన్ మస్క్ ఆమెకు గిఫ్టుగా ఇచ్చి ఉండొచ్చనే టాక్ వినిపిస్తోంది. గతంలో ఎవరో వ్యక్తితో రిలేషన్ షిప్ ద్వారా యాష్లీ సెయింట్ క్లెయిర్‌కు ఒక బాలుడు జన్మించాడని తెలిసింది. ఇప్పుడు మస్క్ ద్వారా మరో సంతానాన్ని ఆమె పొందిందని అంటున్నారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన రోజున రాత్రి మారా లాగోలో నిర్వహించిన ప్రత్యేక విందులో కూడా యాష్లీ సెయింట్ క్లెయిర్ పాల్గొన్నారు. దానికి ఎలాన్ మస్క్ కూడా హాజరయ్యారు.

# బైక్ పై బోల్తా పడిన ట్రక్కు



**సింగ్రౌలి:** మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలి జిల్లాలో బొగ్గుతో నిండిన డంపర్ ట్రక్కు మోటార్‌సైకిల్‌పై బోల్తా పడటంతో ఇద్దరు మరణించారు. ఈ ప్రమాదంతో ఆగ్రహించిన స్థానికులు రోడ్డు దిగ్బంధం నిర్వహించి ఆ ప్రాంతంలోని బస్సులు, ట్రక్కులకు నిప్పంటించారని పోలీసులు శనివారం తెలిపారు. మాడా పోలీస్ స్టేషన్ పరిధిలోని అమిలియా ఘాటి సమీపంలో శుక్రవారం ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసు సూపరింటెండెంట్ మనీష్ ఖత్రి విలేకరులతో మాట్లాడుతూ%ా%. జిల్లా ప్రధాన కార్యాలయం నుండి దాదాపు 35 కిలోమీటర్ల దూరంలో అమిలియా ఘాటి ఉంది. అదానీ గ్రూప్ గనులతో సంబంధం ఉన్న డంపర్ మోటార్‌సైకిల్‌పై బోల్తా పడటంతో ఇద్దరు మరణించారని తెలిపారు. డంపర్ గజ్రా బహ్రా యార్డ్ నుండి బొగ్గును రవాణా చేస్తుండగా ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. కోపంతో ఉన్న గ్రామస్తులు తరువాత సుహెరా, గడా ఖాడ్ మరియు అమిలియా ఘాటి ప్రాంతాలలో నిరసన తెలిపి ఐదు బస్సులు, మూడు డంపర్లను తగలబెట్టారని అధికారి తెలిపారు. వారు ఫ్యాక్టరీ ప్రాంతంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారని, కానీ పోలీసులు వారిని ఆపి చెదరగొట్టారని ఆయన అన్నారు. మృతులను రామ్‌లాలు యాదవ్, రామ్‌సాగర్ లుగా గుర్తించారు. పరిస్థితి అదుపులో ఉందని, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఖత్రి అన్నారు.

# జయలలిత ఆస్తులు..తమిళనాడు

## సర్కారుకు అప్పగింత

**తమిళనాడు :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికారులు శుక్రవారం అప్పగించారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారాగారంలో ఇప్పటివరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10 వేల చీరలు, 750 జతల చెప్పులు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు, తదితరాలను తీసుకెళ్లడానికి భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలను తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్‌ఎన్ మోహన్ సమక్షంలో వాటన్నిటినీ అధికారులకు అప్పగించారు. జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004 లో తమిళనాడు నుంచి కర్నాటకకు బదిలీ అయినప్పుడు అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను ఇక్కడికి తీసుకువచ్చి భద్రపరిచారు. మరోవైపు తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్నాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం తోసిపుచ్చింది. జప్తు చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువను రూ.913.14 కోట్లుగా అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో ఆస్తులను కోర్టు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించారు. ఈ విలువైన వస్తువులను స్వీకరించడానికి తమిళనాడు హోంశాఖ సంయుక్త కార్యదర్శి కోర్టుకు హాజరయ్యారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ట్రెజరీ అధికారులు ఆస్తులను జాగ్రత్తగా అప్పగించారు. ఆ ఆస్తులకు సంబంధించిన రికార్డులను నమోదు చేసే మొత్తం ప్రక్రియను తమిళనాడు అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. ఈ మొత్తం ప్రక్రియ ఒక మూసి ఉన్న గదిలో జరిగింది. చట్టపరమైన విధానాలను అనుసరించి విలువైన వస్తువులను అధికారికంగా తమిళనాడు అధికారులకు అప్పగించారు.



# మహాకుంభమేళాకు వెళ్తూ రోడ్డు ప్రమాదం

ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లోని మేజా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో హైవేపై బస్సును ఢీకొన్న ప్రమాదంలో బొలెరో కారులో ప్రయాణిస్తున్న పది మంది మరణించారని పోలీసులు శనివారం తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లాకు చెందిన యాత్రికులు మహాకుంభానికి స్నానమాచరించేందుకు వెళుతుండగా, శుక్రవారం రాత్రి వారు ప్రయాణిస్తున్న బొలెరో హైవేపై బస్సును ఢీకొట్టిందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వివేక్ చంద్ర యాదవ్ తెలిపారు. ఈ ప్రమాదంలో బొలెరోలో ప్రయాణిస్తున్న 10 మంది మరణించగా, మరో 19 మందికి గాయాలయ్యాయని డీసీపీ తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# భారత దౌత్యానికి పరీక్ష

**న్యూఢిల్లీ :** సరైన పత్రాలు లేని భారత వలసదారులతో కూడిన మరో విమానం నేడు (శనివారం) అమృత్‌సర్‌కు చేరుకోనుంది. ఈ విషయంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం మోడీ ప్రభుత్వంపై మండిపడ్డారు. భారతీయుల్ని ఖైదీల మాదిరిగా కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి స్వదేశానికి పంపడంపై ఆయన కేంద్రంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది భారత దౌత్యానికే పరీక్ష వంటిదని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'నేడు అమృత్‌సర్‌కి భారతీయులున్న మరో విమానం రానుంది. ఈసారి కూడా వారి కాళ్లకు చేతులకు సంకెళ్లు వేస్తారా? అని అందరి దృష్టి ఆ విమానంపైనే ఉంది. భారత్ అమెరికాతో ఎన్నో ఏళ్లుగా దౌత్య సంబంధాలు నెరుపుతుంది. అయినప్పటికీ ఇది భారత దౌత్యానికి పరీక్ష' అని చిదంబరం తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఫిబ్రవరి 5వ తేదీన అమెరికా విమానం ద్వారా 104 మంది భారతీయులు అమృత్‌సర్‌కు చేరుకున్నారు. భారతీయుల బహిష్కరణ విషయంలో భారత విదేశాంగ శాఖ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని చిదంబరం తీవ్రంగా విమర్శించారు. సరైన పత్రాలు లేని భారతీయుల బహిష్కరణకు సంబంధించిన సమాచారం అమెరికా ప్రభుత్వం ఉందని ముందే తెలిసినప్పుడు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖా మంత్రి ఎస్. జై శంకర్ ఈ విషయంపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో సమావేశమైనప్పుడు అక్కడి నుంచి భారతీయుల్ని పంపే అంశాన్ని ఆయన లేవనెత్తారా? అని చిదంబరం ప్రశ్నించారు. మరో 483 మంది భారతీయులను వెనక్కి తీసుకురావడానికి భారత ప్రభుత్వం విమానాలను పంపుతుందా? అని చిదంబరం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
TEL:T/TG/2024/0814



# 286వ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 15 :** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ (15 ఫిబ్రవరి 1739 – 4 డిసెంబర్ 1806) బంజారాల ఆరాధ్య దైవం అతను హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు. సేవాలాల్ మహారాజ్ %ళి2రి%జయంతి పురస్కరించుకుని ఫిబ్రవరి 15న సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో ప్రకటించింది. %ళి3రి%అతను 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా %ళి4రి%గుత్తి మండలంలోని రాంజీనాయక్ తాండలోని రామావత్ గోత్రంలో భీమానాయక్,ధర్మణిమాత దంపతులకు 1739 లో కాళయుక్తి నామ సంవత్సరం మాఘమాసం శుక్లపక్షం ఫిబ్రవరి నెల 15వ తేదీన ఆదివారం రోజున మగ శిశువు జన్మించాడు. %ళి5రి%ఇతనికి సేవాలాల్ అని నామకరణం చేశారు. సేవాలాల్ పెరిగిన తరువాత కొంతకాలంలో మేరమ్మగా పిలువబడే జగదాంబ దేవి ప్రత్యక్షమై సేవాలాల్‌ని నాకు అప్పజెప్పమని భీమనాయక్‌ను అడుగుతుంది. అమ్మ వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం సేవాలాల్ అందుకు ఒప్పుకోడు. తల్లిదండ్రులు సేవాలాల్‌ను అమ్మవారికి అప్పగిస్తుంటే నేను శాఖాహారిని జగదాంబ మాంసాహారి కనుక ఆమెకు నేను ఎలాంటి జీవాలను బలి చేయదలచు కోలేదని అంటాడు. అప్పుడు మేరమ్మ సేవాలాల్‌కు ఎన్నో కష్టాలకు గురి చేస్తుంది. అయిన సేవాలాల్ చలించడు. చివరకు తండాలను, కష్టాల పాలు చేస్తుంది. ఇదంతా సేవాలాల్ కారణంగా జరుగుతుందని తండావాసులు, తాండ రాజ్యం నుంచి అతనిని బహిష్కరిస్తారు. కానీ అమ్మవారికి మేకలను బలి ఇవ్వకుండ అమ్మవారు శాంతిస్తారని ప్రజలు నమ్ముతారు. వారి కోరిక మేరకు ఏడు దేవతలు (సాతీ భావానీ)లకు మేకపోతు బలి ఇవ్వడానికి నిశ్చయించుకుంటారు. ఏడు మేకలను ఏడుగురు అమ్మవారుల ముందు ఉంచుతారు. కాని సేవాలాల్ ప్రజల మూఢనమ్మకానికి ఏకీభవించడు. ఎందుకంటే ఆయన అమాయక ముగ జీవుల్ని బలిచేస్తుంటే చూడలేక, ఒకవేళ అమ్మవారికి బలే ఇష్టమైతే నేనే బలైపోతానని సేవాలాల్ ప్రజల సమక్షంలో తన తలను ఖండించుకొని అమ్మవారి కాళ్ల దగ్గర పడేస్తారు. నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇచ్చి ఆదుకోమని ప్రార్థిస్తాడు. అమ్మవారు సేవాలాల్ శిరస్సును తిరిగి అతని శరీరానికి జోడించి జీవం పోస్తుంది. ఇన్నాళ్లు నేను పెట్టే పరీక్షలో సేవాలాల్ నెగ్గాడు. నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు అయిన ఇతని నాయకత్వంలో ప్రయణించండి అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి సేవాలాల్ జగదాంబమాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకొని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడు. ఆరు నెలల ప్రాయంలోనే సేవాలాల్ కొండపైన చాముండేశ్వరీ దేవతా మూర్తులతో ఆటలు ఆడుకునేవాడు. సేవాలాల్– చాముండేశ్వరి అమ్మవారు ఆటలు ఆడడం రహస్యంగా భీమా నాయక్ గమనించి విచారిస్తే ప్రతిదినం అలాగే అడుకుంటామన్నాడు. పెరిగి పెద్దవాడైన సేవాలాల్ ఆవులు కాసేవాడు. తల్లిసద్ది కట్టిస్తే అది ఎవరికో ఇచ్చి ఆవుల వెంట అడవులోనికి పోయేవాడు. ఒక బంకమట్టితో రొట్టెలు చేసి తినేవాడు. ఈ విచిత్ర ప్రవర్తన తల్లితండ్రులకు తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది.







**బోధనలు :** ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారు. సంత్ సేవాలాల్ మహారాజ్‌గారు, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు. సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుంది%ళి6రి.

**మహిమలు :** సంత్ సేవాలాల్ మహారాజ్ మహిమలు అద్భుతమైనవి. వీటి మీద అనేక కథనాలు కలవు. వాటిలో పురుషున్ని స్త్రీగా మార్చడం,ఒక ముంత బియ్యంతో 10,000 మందికి భోజనాలు పెట్టడం, చనిపోయిన వ్యక్తిని మూడు దినాల తరువాత బ్రతికించడం, విషం కలిపిన తీపి వంటకాలను నిర్వీయం చేయడం. ఉధృతంగా పారే ప్రవాహాన్ని ఆపి తమ తాండ ప్రజలను, ఆవులను దాటించడం. సేవాలాల్‌కు అపకీర్తి తీసుకురావాలని జాదూగర్ వడితియా ఒక పురుసుడికి ఆడవేషం వేసి తీసుకువచ్చి సంతానం ప్రసాదించాలని కోరతాడు. సేవాలాల్ తథాస్తు అంటూ దీవిస్తాడు. నిజంగానే ఆ పురుషుడు స్త్రీగా మారిపోతాడు. అతని పేరు చింగ్ర్యా అబ్బాయి, చింగ్రీ్య అమ్మాయి గా మారిపోతాడు అలాగే సేవాలాల్ దర్బారులోనికి తలవంచి ప్రవేశించడానికి అతడి ప్రవేశ మార్గంలో చిన్న తలుపును ఏర్పాటు చేయగా సేవాలాల్ తన ఆకారాన్ని కుదించుకుని తలవంచకుండానే ఆ దర్వాజాలో నుండి ప్రవేశిస్తాడు. అలాగే సేవాలాల్‌ను బావిలో దిగి సన్నని నూలు పోగు ఆధారంతో పైకి వచ్చి తన భక్తిని నిరూపించారు. ఈరోజు ఫిబ్రవరి ముధోల్ నియోజకవర్గంలో ఆయా గ్రామలలో విట్టోలి తాండ గ్రామంలోనీ 286 వ జయంతి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. అలాగే ముందుగా భోగ్ బండార కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో విట్టోలి తండా గ్రామ పెద్దస్తులు అలాగే గ్రామ తాండ నాయక్ , కరోబారి , అలాగే తాండ పెద్దస్తులు మహిళలు ఆడపడుచులు యువకులు యువకులు ఈ యొక్క కార్యక్రమంలో ఘనంగానే సేవాలాల్ మారాజు జయంతి అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. అలాగే సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజా భివృద్ధికి ఎన్నో ముందడుగులు వేశారు ముందుచూపు చూపారు ప్రతి గ్రామంలో మందిరము అలాగే విగ్రహాలు నిర్మించాలని కోరుతున్నారు

# యధేచ్చగా అక్రమ ఇటుక బట్టీలు

## - కాలుష్యాన్ని వెదజల్లుతున్న పట్టించుకోని అధికారులు



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 15:** ముధోల్ మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ బట్టి వ్యాపారాలు జోరందుకున్నాయి. ఇటుక బట్టీ యజమానుల నిర్లక్ష్యం వల్ల తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటిక బట్టి వ్యాపారం నిర్వహించాలంటే గ్రామపంచాయతీ- మైనింగ్-విద్యుత్-పోలీస్-కార్మిక-ఫారెస్ట్ శాఖల అనుమతి తీసుకొని నిర్వహించవలసి ఉండగా అలాంటి నిబంధన తుంగలో తొక్కి ఇటుక బట్టి వ్యాపారం జోరందుకుంది. ముధోల్ మండలంలోని తరోడ, చించాల, సరస్వతి నగర్, ముద్గల్, పిప్పిరి గ్రామాల్లో ఇటికబట్టి వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఇటుక బట్టి కేంద్రాల వద్ద తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా పట్టించుకుని నాథుడు కరువయ్యారు. ఇటుక బట్టీలు తయారు చేయడానికి అనుమతి లేని కట్టెలు, బియ్యం ఉనుకాతో ఇటికబట్టిలను తయారు చేస్తున్నారు. భైంసా – బాసర రహదారిపై ఇటిక బట్టిల నుండి వెలువడే పొగతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలు జరుగుతేనే తప్ప పట్టించుకునే నాథుడు కరువయ్యారని వానచోదకులు వాపోతున్నారు. సొమ్ము చేసుకుంటున్నారు. మైనింగ్ శాఖకు పన్నులు చెల్లించి అనుమతి తీసుకోవాల్సిన నిబంధన తుంగలోకి తొక్కి ఇష్ట రాజ్యాంగ వ్యాపారం కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీలలో ఇటిక బట్టి వ్యాపారంపై అనుమతులు తీసుకోవాల్సి ఉండగా సదరు పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన అసైన్మెంట్ భూముల్లో ఈ వ్యాపారం ముమ్మరంగా కొనసాగుతుంది. పేదల కోసం ఇచ్చిన భూముల్లో వ్యాపారులు లీజుకు తీసుకొని ఈ దంద కొనసాగిస్తున్నారు. చెరువులో ఉన్న మట్టిని సైతం అక్రమంగా నిలువ చేసుకొని అక్రమ ఇటుక బట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు. విద్యుత్ దొంగతనం చేసుకుంటూ ఇటుక బటీల వ్యాపారము మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఇందులో బాల కార్మికులు సైతం పనిచేస్తున్నారు. ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఇటుక బట్టి వ్యాపారులు తన పలుకుబడిని ఉపయోగించి ప్రమాదాల నుంచి ఇటుక బట్టి యజమానులు బయట పడుతున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో సైతం కార్మికులు ప్రమాదా బారిన సంఘటనలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి వేళ్ళతో పాటు మధ్యాహ్నం సైతం ఇటుకను తరలిస్తూ రోడ్డు ప్రమాదాలు కొనసాగుతున్నాయని స్థానికులు అంటున్నారు . ఈ ప్రమాదాలను అరికట్టవలసిన సదర అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి .ఇప్పటికైనా అక్రమ వ్యాపారులైన ఇటిక బట్టి నిర్వాకులపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# రాజస్థాన్ నుండి తెలంగాణ మీదుగా వలస ఒంటెల కాపర్లు

## - తమ జీవనోపాధి కోసం వలస అంటున్న కాపర్లు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 15 :** రాజస్థాన్ యొక్క ప్రత్యేకమైన వారసత్వ ఒంటె సంస్కృతి పర్యాటక రంగానికి ఒక ప్రత్యేకమైన అవకాశం ఉన్నప్పటికీ కొంతమంది ఒంటెల కాపర్లు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పొట్ట కోటి కోసం నిర్మల్ జిల్లా భైంసా పట్టణం నుండి బాసర మీదుగా నాలుగు ఒంటెలను తీసుకొని ప్రధాన రోడ్డు మార్గనా కాపర్లు బయలుదేరి వెళ్లారు. రాజస్థాన్ యొక్క ఒంటెల కాపరులు రాష్ట్ర చిహ్నాలలో ఒకటిగా ప్రపంచవ్యాప్తంగా వెబ్‌సైట్‌లలో, మ్యాగజైన్‌లలో కనిపించడం మనకు తెలిసిందే. భైంసా బాసర రోడ్డు మార్గాన వెళు న్న ఒంటెలను చూసి ఎంత బాగున్నాయంటూ స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఇదే విషయమై చోటా న్యూస్ ప్రతినిధి విషయం తెలుసుకునేందుకు వారిని ఎక్కడ నుండి వస్తున్నారని అడగగా రాజస్థాన్ నుండి తెలంగాణ మీదుగా ఒంటెలు,మేకలకు మేత,నీరు ఇక్కడ సమృద్ధిగా,పుష్కలంగా ఉందని సమాధానం ఇచ్చారు. దీంతోపాటు మా పొట్టకూటి కోసం ఎవరైనా మాకు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

## - ఒక ద్విచక్ర వాహనం, 30 కిలోల కాపర్ వైర్, 30 వ్యవసాయ కరెంటు మోటార్లు, 5 వేల నగదు స్వాధీనం

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్





**మెట్ పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 15 :** మెట్‌పల్లి సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల జరిగిన దొంగతనాల కేసులలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.6 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్లు, మోటార్ సైకిళ్లు, వ్యవసాయ కరెంటు మోటార్ల దొంగతనాలు ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మెట్‌పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో, మెట్‌పల్లి సీఐ రంజన్ రెడ్డి నేతృత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క బృంద%శీ% సీసీటీవీ ఫుటేజీలు మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఈ రోజు ఉదయం ఇబ్రహీంపట్నం ఎక్స్ రోడ్డు వద్ద ఇబ్రహీంపట్నం ఎస్సై. అనిల్ తన సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారిని విచారించగా వారు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. వీరు మెట్‌పల్లికి చెందిన స్క్రాప్ వ్యాపారితో కలిసి ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది. నిందితులు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కథలాపూర్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగిలించిన వస్తువులను స్క్రాప్ వ్యాపారికి విక్రయించి, డబ్బులు పంచుకునేవారు. ఏ1 నిందితుడు కుంచేపు వెంకటేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ జీవించేవాడు. వచ్చిన డబ్బులు అతని కుటుంబాలకు మరియు జల్సాలకు సరిపోకపోవడంతో ఏదైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకొని గతంలో కూడా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలో (6) మరియు మెట్పల్లి పోలీస్ స్టేషన్ (2) వివిధ దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి తిరిగి వచ్చినారు కూడా ఈజీగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో మళ్లీ దొంగతనాలు చేస్తున్నాడు ఇతడు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఒక గ్యాంగ్ రేప్ కేసులో కూడా ముఖ్యమైన నిందితుడు. ఏ2 సూర్యవంశీ సాయికుమార్ ట్రాక్టర్ డ్రైవర్ పనిచేసు కుంటూ జీవిస్తా ఉన్నాడు. ఇతడు కూడా ట్రాక్టర్ వచ్చే డబ్బులు అతని కుటుంబ అవసరాలకు మరియు అతని జల్సా లకు సరిపోక ఈ క్రమంలో పరిచయమైన మొదటి నిందితుడు కొంచెం వెంకటేష్ తో కలిసి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఏ3 అబ్దుల్ బారి గత కొంత కాలం నుంచి మెట్పల్లి పట్టణంలో స్క్రాప్ బిజినెస్ పేరుతో వ్యాపారం నిర్వహించేవాడు. ఇతను దొంగిలించిన సొత్తును కొనేవాడు. ఈ ముగ్గురు కలిసి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో ఒక వ్యవస్థి కృత నేరానికి తేరాలేపినట్లు తెలిపారు. ఈ కేసును తక్కువ సమయంలో ఛేదించిన డీఎస్పీ రాములు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై అనిల్, ఎస్సై కిరణ్, ఎస్సై రాజు, సిబ్బంది చైతన్య, కిరణ్, అనిల్, సాధు నాయక్ మరియు మారుతీ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# సరస్వతి శిశు మందిర్ మైదానంలో బూత్ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం




**జగిత్యాల టౌన్ (మన వెలుగు) ఫిబ్రవరి 15 :** స్థానిక జగిత్యాల పట్టణంలో గల సరస్వతి శిశు మందిర్ మైదానంలో ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డి చిన్న మైల్ ని గెలిపించాలని, దాని కొరకై భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు, పట్టభద్రులు అందరూ సమిష్టిగా కృషిచేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఉచిత సంక్షేమాల పేరిట మోసం చేసిన తీరు సంక్షిప్తంగా వివరించి చైతన్యం తీసుకురావాలని, ప్రస్తుతం దేశం మొత్తం భారతీయ జనతా పార్టీ పాలనవైపే మొగ్గు చూపుతుందని, దానికి ఉదాహరణ దేశ రాజధాని అయిన ఢిల్లీలో అఖండ విజయం సాధించడమే కాకుండా గతంలో ఎన్నడూ లేనివిధంగా పలు రాష్ట్రాలలో విజయాన్ని సాధించిన తీరును గుర్తు చేశారు. ఈ సందర్భంగా నలువాల తిరుపతి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన డాక్టర్ అంజిరెడ్డి మైల్ విజయం స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కనుక భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి సర్వత్ర కృషి చేయాలని హితువు పలికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుమల్ల కృష్ణ హరి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, ఉపాధ్యక్షుడు, గాదాసు రాజేందర్, జున్ను రాజేందర్, జున్ను సంతోష్,అయ్యాం గారి భూమయ్య పట్టభద్రుల ఎం ఎల్ సి ఇంచార్జి గా,ఆర్మూర్ రాజేష్(అసెంబ్లీ ఇంచార్జ్),దశరథ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో పూజలు మార్కెట్ కమిటీ ఛైర్మన్

**ముధోల్ (మనవెలుగు) ఫిబ్రవరి 15 :** ముధోల్ మండలంలో ఎడ్ బిడ్ గ్రామంలో గల మల్లన్న దేవుని జాతర ప్రారంభమై నాలుగు రోజులుగా ఎంతో కనుల పండుగా కొనసాగుతుంది దీంతో శనివారం రోజున మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆనంద్ రావు పటేల్ సందర్శించుకుని ప్రత్యేక పూజలను చేసే మొక్కలను చెల్లించుకున్నారు ఆలయ నిర్వహకులు ఆయనను శాలువా తో సన్మానించారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్, మండల ఇన్చార్జి గంగారెడ్డి ఉన్నారు

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన యువకులు

**ముధోల్ (మన వెలుగు ) ఫిబ్రవరి15 :** బాసర గోదావరి నదిలో బ్రిడ్జి పైనుంచి ఎందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి ప్రాణాలను అదే సమయంలో అక్కడ ఉన్న యువకులు కవిన్, కిషోర్, చాకచక్కంగా పట్టుకొని నిజాంబాద్ జిల్లా నందిపేట్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గంగాధర్ గోదావరి నది బ్రిడ్జిపై నుంచి దుంకెందుకు ప్రయత్నం చేయడంతో అటుగా వెళుతున్న ఇద్దరు యువకులు గమనించి అతనిని కాపాడి బాసర పోలీసులకు అప్పగించారు

# మైత్రి సివిల్ కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించిన అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి(మన వెలుగు)ఫిబ్రవరి 15** : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లో దాసరి రాహుల్ ప్రదీప్ బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మైత్రి కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ఆఫీస్ ను శనివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు వారిరువురిని మైత్రి కన్స్ట్రక్షన్ యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులుగా సమాజ శ్రేయస్సు కై పనిచేస్తూ మరొక అడుగు ముందుకు వేస్తూ కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించి, సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో కన్స్ట్రక్షన్స్ లోన్లు ఇప్పించి మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రాంతాన్ని ఎంచుకొని ఇలాంటి ఆఫీసు ఓపెన్ చేయడం సంతోషకరమని, ఆఫీస్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో శ్రేయోభిలాషి తెల్ల హరికృష్ణ ఆల్విన్ కాలనీ డివిజన్ కి సంబంధించిన వివిధ రాజకీయ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు, మహిళా నాయకురాలు,మిత్రులు శ్రేయోభిలాషులు జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు



**కూకట్పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి15:** శిక్షణలో భాగంగా 2024 బ్యాచ్ ట్రైనీ ఐపీఎస్ లు శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న పనులను,వివిధ కేసుల పనితీరును పరిశీలించారు. 2024 ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన శశాంత్ ఎన్.ఏం (కర్ణాటక), అభిషేక్ షిర్రా (రాజస్థాన్), హస్సన్ రియాజ్ (మల్దీవ్స్) లు పోలీస్ స్టేషను సందర్శించిన వారిలో ఉన్నారు. వీరికి బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికి సహకరించారు. స్టేషన్ పరదిలో పలు అంశాలపై సీఐ నర్సింహా రాజును వారు అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ నుంచి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వరకు నిర్వర్తించే విధులను ఆయన ట్రైనీ ఐపీఎస్‌లకు వివరించారు. అంతేకాక ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుల రిమాండ్, చార్జిషీట్ దాఖలు, కేసుల దర్యాప్తుతోపాటు విధుల్లో పాటించాల్సిన నియమ నిబంధనలపై బాలానగర్ సిఐ నర్సింహా రాజు వారికి సవివరంగా వివరించారు. ఇందులో సిఐ నర్సింహా రాజు తోపాటు ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ, ఏఎస్ఐలు ఆంజనేయులు, ప్రభాకర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


# సేవలతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు





**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 15:** బైంసా మండలంలోని చుచుంద్ గ్రామంలో దివ్యాంగులైన ఇద్దరు పిల్లలు కలిగిన వితంతువు తాడొల్ల యోగిత కుటుంబానికి దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.మూడు లక్షలతో నిర్మించిన గృహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందియమని, నిరుపేద కుటుంబ గృహ నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించారు. ఆ కుటుంబానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని, సేవల ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ పంచగుడి మహేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీఓ మొహిన్ హుస్సేన్, ఉపాధ్యాయులు వెంకటేష్, సురేష్, గణపతి, పండరి, రాజేశ్వర్ ,గౌతం, శ్రీవాణి అజయ్,రోహిత్, రమాదేవి, శంకర్, శివ, శ్రీధర్, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 15:** అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం బైంసా పట్టణంలోని డాక్టర్ అసోసియేషన్ భవనములో తెలంగాణ తెలుగు కళానిలయము, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ముధోల్ నియోజకవర్గము అలాగే బాల రామ శతకం పుస్తకావిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు...రాచరిక పరిపాలన వలన వలస పాలకుల పరిపాలన వలన అణగారిన తెలంగాణను విముక్తి చేయడానికి తెలంగాణ బిడ్డలు ధైర్య సాహసాలతో పోరాడి తెలంగాణను సాధించారు. ఈ పోరాటంలో ముధోల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ భాగస్వాములై ఉద్యమానికి ఊపిరి పోశారు .ఈ ఉద్యమకారులు చరిత్రను పుస్తక రూపంలో తీసుకొని రావడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ ప్రయత్నం ఫలితంగా తెలంగాణ తెలుగు కళానిలయం రచయితల ఈ పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. తెలంగాణ తెలుగు కళానిలయం కార్యవర్గ సభ్యులు సోమ జనార్ధన్ రెడ్డి, జాదవ్ పుండలీక్ రావు పాటిల్ ,కడారి దశరథ్, పీసర శ్రీనివాస్ గౌడ్, బసవరాజులు ,సంయుక్తంగా తెలంగాణ ఉద్యమకారులు నియోజవర్గం పేరిట పుస్తకాన్ని తీసుకొని రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి, బైంసా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ .ఏ. దామోదర్ రెడ్డి , తెలంగాణ ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం.రామకృష్ణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, వైస్ చైర్మన్ ఫరూక్ అహ్మద్, మాజీ చైర్మన్ రాజేష్ బాబు, రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్షులు నాగనాథ్ రచయితలు , జాదవ్ పుండలిక్ రావు పాటిల్, , పీసర శ్రీనివాస్ గౌడ్ ఉద్యమకారులు ,జేఏసీ నాయకులు రవి పాండే ,గిరిధర్ జంగ్మే, గౌతమ్ పింగ్లే ,భీంరావ్ డోన్ గ్రే, ముధోల్ నియోజకవర్గం ఉద్యమకారుల అధ్యక్షులు భోంస్లే పండిత్ రావు, జిల్లా నాయకులు చాకేటి లస్మన్న, కుబీర్ అధ్యక్షులు పుప్పాల పీరాజీ, కుంటాల అధ్యక్షులు రమేష్ గౌడ్ , సోలంకి భీమ్ రావు, బాశెట్టి రాజన్న,మాజీ కౌన్సిలర్ గౌతమ్ పింగ్లే , తలోడ్ శ్రీనివాస్,కూన వనిత,టి.జగన్ , సయ్యద్ ఇస్మాయిల్, నిర్మల్, సారంగాపూర్, సోన్, నర్సాపూర్, తానూర్, లోకేశ్వరం, ముధోల్, కుంటాల,కుబీర్, బాసర , భైంసా మండలాల ఉద్యమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్



**కూకట్పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 15:** బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆదర్శమూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో సేవాలాల్ జయంతి ఉత్సవంలో శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు జయంతి వేడుకలలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి బంజారాలు జగదాంబ మాతను ఎలాంటి ప్రతిఫలమూ ఆశించకుండా పూజించాలనీ, మత్తు, దూమపానాలు శాపాలు వంటివని అయన బోధించారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసారని, సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్ లోని దాదాపు 11 కోట్ల మంది బంజారాలకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. సంచార జాతివారైన వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్య సాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతుందన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని, లక్ష్య సాధనకు నిరంతరం ప్రయత్నించాలని సందేశం ఇచ్చారన్నారు. సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీక అని, సేవాలాల్ మహారాజ్ ప్రవచనాలు కేవలం బంజారా సమాజానికే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, శ్రీమతి కైలా, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్యయత్నం



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 15 :** వ్యక్తిగత కారణాలతో తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యాయత్నం చేసిన వివాహిత మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్సై రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంబాల హారిక (30)అనే వివాహిత తన ఇద్దరు పిల్లలు కృష్టంత్(10) మయంత లక్ష్మి(8)లతో కలిసి తన ఇంట్లో గురువారం ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించగా అదే రోజున వారిని జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని యశోదకు తరలించగా.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందని. ఆమె పిల్లల పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి సోదరుడు ఒళ్ళెం కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై రవి కిరణ్ తెలిపారు.

# బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శి



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 15:** ముధోల్ మండలంలోని ఎడ్బిడ్ తాండ, విట్టోలి తండా, తరోడా తాండ, రువ్వి తాండలో బంజారాల ఆరాధ్యదైవము సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బంజారాల నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడుగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బంజారా సమాజం యొక్క ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సమాజం కోసం అనేక సంస్కరణలు చేసి అహర్నిషలు సమాజం కోసం కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ నాయక్, ఎడ్బిడ్ తాండ, విట్టొలి తాండ మాజీ సర్పంచ్లు ధూమ్ నాయక్, విజేష్, నాయకులు గణపతి, విశ్వనాథ్, జై చంద్ (జలు) గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్



**ముధోల్ (మన వెలుగు ) ఫిబ్రవరి15:** బైంసా పట్టణంలో శనివారం రోజున ముగ్గురు బైక్ దొంగలను బైంసా పోలీసులు అరెస్ట్ చేశారు సీఐ గోపీనాథ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు ధర్మాబాద్కు చెందిన సాయినాథ్, హింగోలి జిల్లా బాస్మతి కు చెందిన అనిల్, పర్బాని జిల్లా గౌర్ కు చెందిన అనిల్ మద్యానికి బానిసై జాల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నారు గత నెల 22న ఇళ్ళ ముందు నిలిపి ఉంచిన రెండు బైకులను దొంగలించారు బైకులను స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్టు చేసినట్లు సిఐ గోపీనాథ్ తెలిపారు

# నేడు మాత రమాబాయి అంబేద్కర్ జయంతి

**మధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 15:** భారత రాజ్యాంగం రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ భార్య మాత రమాబాయి జయంతి సందర్భంగా భైంసా పట్టణంలోని నరసింహ నగర్ బుద్ధ విహార్ వద్ద బుద్ధ విహార్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ నెల 16న సాయత్రం 5 గంటలకు మాత రమాబాయి జీవిత చరిత్ర పై మహారాష్ట్ర పూణే కు చెందిన రమణి బబిత ఆకాశ్ ద్వారా ఏకాపాత్రభినమంపై ప్రసంగాలు ఉంటాయి అని ఘద్పలే అంజలి బింభి సార్ ఆధ్వర్యంలో భీమ్ గీతాల కార్యక్రమం ఉంటాయని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని బుద్ధ విహార్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్, ఓల్డ్ చలన్స్ రికవరీ

**ముధోల్ (మనవెలుగు) ఫిబ్రవరి15 :** ముధోల్ మండలంలోని తరోడ - చించాల రోడ్డుపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్, ఓల్డ చలన్స్ రికవరీ ప్రతి ఒక్కరికి హెల్మెట్ ధరించాలని సూచించారూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో ఒక్కరు అడ్డంగా దొరికిపోయారు ఎండ నక్క వాన నక్క పోలీస్ బృందం ప్రజల క్షేమం కోసం ఆర్ సి ఇన్సూరెన్స్ లైసెన్స్ హెల్మెట్ ధరించి జాగ్రత్తలు చేసుకోవాలని లేదా కఠిన చర్యలు చేపడతామని పోలీస్ బృందం సూచించారు.

# దానిమ్మతో ఆరోగ్య ప్రయోజనాలు..!



దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ కొంతమందికి ఇది హాని చేస్తుంది. దానిమ్మ పండు ఎవరు తినకూడదో ఇప్పుడు చూద్దాం. దానిమ్మలో విటమిన్ ఙ, ఖ, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. దానిమ్మ రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఎముకల ఆరోగ్యం, రక్త ప్రసరణకు సహాయపడుతుంది. కానీ దానిమ్మ కొంతమందికి దుష్ప్రభావాలను కలిగిస్తుంది. దానిమ్మ తింటే ఎవరికి నష్టం జరుగుతుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. మీకు అలెర్జీ సమస్యలు ఉంటే దానిమ్మపండు తినకూడదు. దానిమ్మ తినడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. చర్మ సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండు తిన్న తర్వాత చర్మంపై దద్దుర్లు, అలెర్జీ వంటి సమస్యలను ఎదుర్కొంటారు.తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మను తినకూడదు. దానిమ్మ చల్లదనాన్ని ఇస్తుంది. అదే విధంగా రక్త ప్రసరణను నెమ్మదిస్తుంది. తక్కువ రక్తపోటు కోసం మందులు తీసుకునే వ్యక్తులు దానిమ్మ తినడం వల్ల హాని కలుగుతుంది. ఎందుకంటే అందులోని పదార్థాలు ఔషధంతో ప్రతిస్పందిస్తాయి. అధిక రక్తపోటు ఉన్నవారు దానిమ్మ పండు తింటే రక్తపోటు పెరుగుతుంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు దానిమ్మ పండును తీసుకుంటే మరింత తీవ్రమవుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు దానిమ్మపండు తింటే హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దానిమ్మ తినకూడదు. ముఖ్యంగా షుగర్ ఎక్కువగా ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. దానిమ్మలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచే అవకాశం ఉంది. అజీర్ణ సమస్యలతో బాధపడేవారు దానిమ్మ పండ్లను తింటే కడుపు ఉబ్బరంతో అసౌకర్యం కలుగుతుంది. దానిమ్మపండులో ఉండే శీతలీకరణ స్వభావం వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు.

# నోటి అల్సర్ వ్యాధులకు ముందస్తు సంకేతం



నోటి పూత అనేది ఒక సాధారణ సమస్య. అందుకే చాలా మంది దీనిని తీవ్రంగా పరిగణించరు. ఈ సమస్య ఏ వయసు వారికైనా రావచ్చు. కానీ తరచుగా నోట్లో పుండ్లు, గాయాలు కనిపించడాన్ని తేలిగ్గా తీసుకోకూడదు. ఇది ఓ తీవ్రమైన అనారోగ్య సమస్యకు ముందస్తు సంకేతంగా సూచిస్తుంది. కాబట్టి వీటి గురించి అజాగ్రత్తగా ఉండటం మంచిది. వైద్యుడిని సంప్రదించి అవసరమైన మందులు తీసుకోవాలి. నోటి పూతల అనేది ఒక సాధారణ సమస్య. చాలా మంది దీనిని తీవ్రంగా పరిగణించరు. ఈ సమస్య ఏ వయసు వారికైనా రావచ్చు. సాధారణంగా నోటి లోపల, నాలుకపై లేదా బుగ్గలు, పెదవులు లేదా గొంతు లోపలి భాగంలో ఇవి సంభవిస్తాయి. ఈ గాయాలు, కొన్నిసార్లు చాలా బాధాకరంగా ఉంటాయి. తినడానికి, త్రాగడానికి, మాట్లాడటానికి ఇబ్బందిగా ఉంటాయి. ఈ గాయాలు కొన్ని రోజుల్లోనే వాటంతట అవే నయం అవుతాయి. కానీ ఇలా పదే పదే జరిగితే లేదా ఎక్కువ కాలం నయం కాకపోతే విస్మరించడం ప్రమాదకరం. ఈ గాయాలు శరీరంలోని కొన్ని తీవ్రమైన సమస్యలకు సంకేతం. పదే పదే వచ్చే నోటి పూతల వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం. నోటి పూతలే పదే పదే రావడానికి ప్రధాన కారణం శరీరంలో పోషకాలు లేకపోవడం. విటమిన్ బి12, ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాల లోపం నోటి పూతల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ పోషకాలు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆహారంలో ఈ పోషకాలు లోపిస్తే, అది నోటి పూతలకు దారితీస్తుంది. నోటి పూతలకు మరొక కారణం జీర్ణవ్యవస్థలోని సమస్యలు. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం, అజీర్ణం వంటి కడుపు సమస్యలు శరీరంలో టాక్సిన్స్ స్థాయిలను పెంచుతాయి. ఇది నోటి పూతల ప్రమాదాన్ని పెంచుతుంది. ఆయుర్వేదం ప్రకారం, కడుపు వ్యాధులు, శరీరంలో పిత్తం పెరగడం నోటి పూతలకు కారణమవుతాయి. మీకు జీర్ణ సమస్యలు, తరచుగా నోటి పూతలు వస్తుంటే శరీర అంతర్గత సమతుల్యతలో అంతరాయం కలిగిందనడానికి ఇదొక సూచన.

# జామ, అరటి ఏది మంచిది...?



ఇటీవలి కాలంలో ఒత్తిడితో కూడిన జీవనశైలి, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం కారణంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషక ఆహారాలు, పండ్లు తీసుకోవడం చాలా ముఖ్యం. చాలా మంది భోజనం తర్వాత అరటిపండ్లు తింటారు. కానీ మీరు అరటిపండ్లు, జామ పండ్లు తినే వారైతే, ఈ పండ్ల వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకోవాలి. మీ రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరూ రోజూ తినే పండ్లలో అరటిపండ్లు, జామ పండ్లు ఉంటాయి. ఈ రెండు పండ్లు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి. కానీ ఈ రెండింటిలో ఏది ఆరోగ్యకరమైనదో చాలా మందికి తెలియదు. జామ పండ్లలో విటమిన్ సి, ఫైబర్, విటమిన్లు ఎ, బి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీని రెగ్యులర్ వినియోగం రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఈ పండు ఆమ్లతను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. శరీరాన్ని వైరస్‌ల నుండి రక్షిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అందువల్ల, బరువును నియంత్రించుకోవాలనుకునే వారికి ఈ పండ్లు ఉత్తమ ఎంపికగా పరిగణించబడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. అతిగా తినడాన్ని నివారిస్తుంది. అదనంగా, సూర్యుని అతినీలలోహిత కిరణాల వల్ల కలిగే సమస్యల నుంచి చర్మాన్ని రక్షించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో, పీరియడ్స్ నొప్పి తీవ్రతను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.చాలా మంది రోజుకు కనీసం ఒక అరటిపండు తింటుంటారు. ఇందులో పొటాషియం, ఐరన్, కాల్షియం, నియాసిన్, మెగ్నీషియం, రిబోఫ్లేవిన్, విటమిన్ బి6 వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీని రెగ్యులర్ వినియోగం ఆకలిని తగ్గిస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఇది శరీర బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇందులో కాల్షియం అధికంగా ఉండటం వల్ల, ఇది ఎముకలు, దంతాల ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది మలబద్ధకం, జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ రెండు పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో సమృద్ధిగా ఉండటం వలన ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కానీ తక్కువ కేలరీలు కలిగిన, బరువు నియంత్రణకు సహాయపడే పండు కోసం మీరు చూస్తున్నట్లయితే మాత్రం జామ మంచి ఎంపిక. కానీ అరటిపండు శరీర శక్తికి మంచి ఎంపిక. వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఈ పండును తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది.

## ఈ ఎర్రటి పదార్థాన్ని పాలలో కలిపి తాగితే.. వృద్ధాప్యం దరిచేరదు..!

అందాన్ని పెంచుకోవడానికి చాలా మంది అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. ముఖ్యంగా అమ్మాయిలు తమ అందం గురించి ఎన్నో కలలు కంటుంటారు. అందుకోసం వారు అనేక సౌందర్య ఉత్పత్తులను,వివిధ రకాలైన ఇంటి చిట్కాలను ట్రై చేస్తుంటారు. అయితే, రసాయనాలు కలిగిన ఖరీదైన బ్యూటీ ఉత్పత్తులు కొన్నిసార్లు ఆశించిన ఫలితాలను ఇవ్వవు. చాలా మందికి వాటి కారణంగా అలెర్జీలు, ఇతర సమస్యలు కూడా మొదలవుతాయి. అందుకే మీరు మీ చర్మాన్ని లోపలి నుండి చికిత్స చేయడం ద్వారా సహజంగా అందంగా మార్చుకోవచ్చు. దీని కోసం మీరు రోజూ కుంకుమపువ్వు పాలు తాగాలని నిపుణులు చెబుతున్నారు.కుంకుమ పువ్వు చర్మ సౌందర్యానికి దివ్యౌషధంగా పనిచేస్తుంది. పరిమిత పరిమాణంలో పాలతో కలిపి తాగడం ఆరోగ్యానికి, చర్మానికి రెండింటికీ మేలు చేస్తుంది. కుంకుమపువ్వులో ఉండే యాంటీఆక్సిడెంట్లు అకాల వృద్ధాప్యానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే, ఇది చర్మం గీతలు, ముడతలను తగ్గించడంలో సహాయపడుతుంది.



కుంకుమపువ్వులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మాన్ని ఉపశమనం కలిగించడానికి, ఎరుపును తగ్గించడానికి సహాయపడతాయి. చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. ఈ పాలు చర్మం రంగును సమం చేస్తాయి. ఛాయను కూడా మెరుగుపరుస్తుంది. మీ చర్మంపై నల్లటి మచ్చలతో ఇబ్బంది పడుతుంటే, కుంకుమపువ్వుతో చేసిన పాలు మీకు ప్రయోజనకరంగా ఉంటాయి. దీన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల హైపర్పిగ్మెంటేషన్ , నల్లటి మచ్చలు తగ్గుతాయి. కుంకుమపువ్వులోని సహజ ఆమ్లాలు ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తాయి. ఇది చనిపోయిన చర్మ కణాలను తొలగించి, చర్మపు రంగును సమానంగా ఉంచడంలో సహాయపడుతుంది.కుంకుమ పువ్వు రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది. ఇది చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది. ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.. అటువంటి పరిస్థితిలో, ప్రతిరోజూ కుంకుమపువ్వు పాలు తాగడం మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేసే లక్షణాలను కలిగి ఉంటుంది. మీరు పొడి చర్మంతో ఇబ్బంది పడుతుంటే, దాన్ని వదిలించుకోవడానికి కుంకుమపువ్వు పాలు ఒక గొప్ప పరిష్కారం. దీనిలో ఉండే మాయిశ్చరైజింగ్ లక్షణాలు పొడి చర్మాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, చర్మాన్ని మృదువుగా చేస్తాయి. చాలా మంది కళ్ళ కింద నల్లటి వలయాలతో ఇబ్బంది పడుతున్నారు. కుంకుమపువ్వు పాలను కళ్ళ కింద పూయడం వల్ల నల్లటి వలయాలను తగ్గించడంలో సహాయపడుతుంది

# కంటి ఆరోగ్యాన్ని కాపాడే విటమిన్



మన కళ్ళు మనకు చాలా విలువైనవి. చూపు స్పష్టంగా ఉండాలంటే విటమిన్ ఎ పోషకం చాలా ముఖ్యం. విటమిన్ ఎ తక్కువైతే కళ్ళు పొడిబారడం, రాత్రిపూట సరిగ్గా కనిపించకపోవడం, చూపు మందగించడం వంటి సమస్యలు వస్తాయి. అందుకే మన ఆహారంలో విటమిన్ ఎ ఉండేలా చూసుకోవాలి. విటమిన్ ఎ ఎక్కువగా ఉండే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పాలు, జున్ను, పెరుగులో విటమిన్ ఎ తో పాటు జింక్ కూడా ఉంటుంది. జింక్ విటమిన్ ఎ రెటీనాకు చేరడానికి సహాయపడుతుంది. అయితే పాలు, పెరుగును మితంగా తీసుకోవడం మంచిది. పాలకూర, ఇతర ముదురు ఆకుపచ్చ కూరగాయలలో విటమిన్ ఎ తో పాటు లుటీన్, జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి కళ్ళను హానికరమైన కాంతి నుండి రక్షిస్తాయి. ఆకుకూరలను స్మూతీస్‌లో వేసుకోవచ్చు, సలాడ్స్‌లో కలుపుకోవచ్చు లేదా వెల్లుల్లితో కలిపి వండుకోవచ్చు. క్యారెట్లు కంటికి చాలా మంచివి. వీటిలో బీటా-కెరోటిన్ అనే విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి, రేచీకటిని నివారించడానికి, వయసుతో వచ్చే చూపు తగ్గడాన్ని అడ్డుకోవడానికి సహాయపడుతుంది. క్యారెట్లను పచ్చిగా తినొచ్చు, వండొచ్చు లేదా జ్యూస్ చేసుకొని కూడా తాగొచ్చు. చిలగడదుంపల్లో విటమిన్ ఎ చాలా ఎక్కువ. ఒక చిన్న సైజు చిలగడదుంప తింటే చాలు.. రోజుకి కావలసిన విటమిన్ ఎ లో రెండింతల కంటే ఎక్కువ అందుతుంది. వీటిని కాల్చి, మెత్తగా చేసి, లేదా ఫ్రైస్ లాగా కూడా తినొచ్చు. గుడ్లలో కూడా విటమిన్ ఎ ఉంటుంది. ముఖ్యంగా గుడ్డు పచ్చసొనలో ఈ పోషకం ఎక్కువ. గుడ్లలో లుటీన్, జియాక్సంతిన్ కూడా ఉంటాయి. ఇవి మచ్చల క్షీణతను నివారిస్తాయి. చూపును పదునుగా ఉంచుతాయి. గుడ్లను ఉడకబెట్టి, స్క్రాంబుల్డ్ ఎగ్స్ లాగా లేదా ఆమ్లెట్ వేసుకొని తినొచ్చు. చేపలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ తో పాటు విటమిన్ ఎ కూడా ఉంటుంది. ఇవి కంటి పొడిబారడాన్ని తగ్గిస్తాయి, కంటి పనితీరును మెరుగుపరుస్తాయి. చేపలు తినని వాళ్ళు చేప నూనె సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చు.

# డయాబెటిస్‌కు ఇలా చెక్




మీ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నప్పుడు ప్రీ-డయాబెటిస్ గా పేర్కొంటారు.. అయితే, మీ ఆహారం అలవాట్లను మార్చుకోవడం ద్వారా, అది డయాబెటిస్‌గా మారకుండా నిరోధించవచ్చు. ఆహారంలో ఎలాంటి మార్పులు తీసుకోవాలి.. ఏ విషయాలను గుర్తుంచుకోవాలి..? ప్రస్తుత కాలంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా లక్షలాది మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. శరీరంలో ఇన్సులిన్ తగినంత పరిమాణంలో ఉత్పత్తి కానప్పుడు, గ్లూకోజ్ రక్తంలో చేరడం ప్రారంభమవుతుంది.. ఇది డయాబెటిస్‌కు కారణమవుతుంది. డయాబెటిస్ దీర్ఘకాలిక వ్యాధి.. వాస్తవానికి ఇది జీవక్రియ సంబంధిత వ్యాధి.. దీనిని ఆహారంతో నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. వైద్యపరిభాషలో చెప్పాలంటే.. డయాబెటిస్ అనేది, శరీరం ఆహారాన్ని శక్తిగా మార్చే సామర్థ్యాన్ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితి. శరీరంలో తగినంత ఇన్సులిన్ లేకపోవడం వల్ల డయాబెటిస్ వస్తుంది. అయితే.. డయాబెటిస్ వచ్చే ముందు, ఒక వ్యక్తి ప్రీ డయాబెటిస్ దశలో ఉంటాడు.. రక్తంలో చక్కెర స్థాయి 100 నుంచి 125ఎమ్జీ/డీఎల్ మధ్య ఉంటే, ఆ వ్యక్తి ప్రీ-డయాబెటిక్ అని అర్థం. అటువంటి పరిస్థితిలో, మీ జీవనశైలిలో, ఆహారంలో అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా.. అది డయాబెటిస్‌గా మారకుండా నిరోధించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఢిల్లీలోని అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లోని డాక్టర్ సంచయన్ రాయ్ (సీనియర్ కన్సల్టెంట్, ఇంటర్నల్ మెడిసిన్) మాట్లాడుతూ.. ప్రీ-డయాబెటిస్ గుర్తించిన వెంటనే మీరు కొన్ని తక్షణ చర్యలు తీసుకుంటే, దానిని నియంత్రించవచ్చన్నారు. చాలా సార్లు ప్రజలు ఈ వైద్య పరిస్థితి గురించి నిర్లక్ష్యంగా ఉంటారని, దీని కారణంగా వారికి మధుమేహం వస్తుందని నిపుణులు అంటున్నారు. కానీ మీ ఆహారం, జీవనశైలిని మార్చుకోవడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చన్నారు. డాక్టర్ సంచయన్ రాయ్ మాట్లాడుతూ.. మీరు ప్రీ-డయాబెటిస్ గురించి తెలుసుకున్న తర్వాత, మీ ఆహారాన్ని మార్చుకోవాలి. ఇలాంటి సమయంలో మరిన్ని పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు తినండి. ఇది మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది.. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మీ ఆహారం నుంచి ప్రాసెస్ చేసిన చక్కెర, కార్బోహైడ్రేట్లను తొలగించాలని నిపుణులు చెబుతున్నారు. ప్రీ డయాబెటిస్ సమయంలో మీరు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. నడక, పరుగు, సైక్లింగ్ లేదా ఈత వంటి వ్యాయామం చేయడం వల్ల మీ శరీరం ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అధిక బరువు పెరగడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది.. కాబట్టి మీ బరువును నియంత్రించుకోండి. ఇది కాకుండా, మీ ఒత్తిడిని తగ్గించుకోండి. రోజూ యోగా, ధ్యానం చేయండి. ఇది మీ శరీరంలో ఒత్తిడి హార్మోన్ల స్థాయిని తగ్గిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మీ రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. దీనితో మీరు డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. మీ వైద్యునితో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపడం, వారు ఇచ్చిన సలహాలను పాటించడం కూడా ముఖ్యమని నిపుణులు అంటున్నారు.

# కాంట్రవర్సీలకు విశ్వక్ సమాధానం



ఏ బ్యాగ్రౌండ్ లేకుండా ఫిలిం ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తనకంటూ ఒక ఫాలోయింగ్, మార్కెట్ సంపాదించుకున్నాడు యువ కథానాయకుడు విశ్వక్సేన్. ఇప్పటి యువతకు ప్రతిబింబంలా కనిపించే విశ్వక్.. చాలా అగ్రెసివ్‌గా ఉంటాడు. తన సినిమాలను అతను ప్రమోట్ చేసుకునే తీరు అందరి దృష్టినీ ఆకర్షిస్తుంది. ఏదో ఒక కామెంట్ చేయడం ద్వారా అందరి చూపూ తన వైపు తిప్పుకుంటాడు.కొన్నిసార్లు తన వ్యాఖ్యలు, చర్యలు వివాదాస్పదం అవుతుంటాయి. అవి పబ్లిసిటీకి ఉపయోగపడుతుంటాయి కూడా. ఐతే విశ్వక్ కావాలనే కాంట్రవర్సీలు క్రియేట్ చేస్తాడనే అనుమానాలు కూడా జనాల్లో ఉన్నాయి. 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సహా కొన్ని చిత్రాల విడుదలకు ముందు రాజుకున్న వివాదాల వల్ల ఆయా చిత్రాలకు మంచి పబ్లిసిటీ వచ్చిందన్న అభిప్రాయం ఉంది.తాజాగా 'లైలా' సినిమా రిలీజ్ ముంగిట ఆ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో పృథ్వీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడం.. దీని మీద సోషల్ మీడియాలో పెద్ద చర్చ జరగడం.. బాయ్‌కాట్ లైలా హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ కావడం.. దీనిపై టీం ప్రెస్ మీట్ పెట్టడం.. ఇదంతా తెలిసిన విషయమే. మీ ప్రతి సినిమా ముంగిట ఈ వివాదాలేంటి, పబ్లిసిటీ కోసం ఇలాంటివి మీరే చేస్తున్నారా అని విశ్వక్‌ను అడిగితే.. "కాంట్రవర్సీలను ఎవరూ కోరి తెచ్చుకోరు. నాకైతే ఇవి వద్దు అనే అనిపిస్తుంది. నా చివరి మూడు సినిమాల విషయంలో వివాదాలేమీ లేవు. 'లైలా' ఈవెంట్లో వేరే నటుడు మాట్లాడిన మాటల మీద వివాదం చెలరేగింది. నేను మూడు నెలలకో సినిమా చేస్తున్నా. ఏదో ఒక సినిమా విషయంలో ఏదైనా జరిగినా సరే ప్రతిసారీ కాంట్రవర్సీ వస్తున్నట్లు అనిపిస్తుంది. రోడ్డు మీద ఎక్కువ తిరిగితేనే కదా ప్రమాదాలు జరుగుతాయి. అలాగే నేను ఎక్కువ సినిమాలు చేయడం వల్ల ఇలా జరుగుతోందేమో. సినిమా వేడుకల్లో ఆర్టిస్టులు, టెక్నీషియన్లు సినిమాల గురించి మాత్రమే మాట్లాడాలని నిబంధన వస్తే సంతోషమే. అది పెద్దవాళ్లు తీసుకోవాల్సిన నిర్ణయం" అని విశ్వక్ తెలిపాడు.

# ఎట్టకేలకు క్షమాపణలు



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ తాజా చిత్రం లైలా పై కొనసాగుతున్న వివాదానికి ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడిందని చెప్పక తప్పదు. ఈ వివాదాన్ని రేపిన కమెడియన్ 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ ఎట్టకేలకు క్షమాపణలు చెప్పాడు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన ఓ వీడియో విడుదల చేశారు. తాను బేషరతుగా క్షమాపణలు చెబుతున్నానని చెప్పిన పృథ్వీ.. బాయ్ కాట్ లైలాకు స్వస్తి పలకాలని, వెల్ కమ్ లైలా అంటూ స్వాగతం పలకాలని కోరారు. సారీ చెబుతూ పృథ్వీ విడుదల చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇటీవలే లైలా సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ జరగగా.. ఆ వేదిక మీద మాట్లాడిన పృథ్వీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సినిమాలో తన పాత్ర గురించి వివరిస్తూ.. తన బామ్మర్దుల వద్ద 150 గొర్రెలు ఉంటాయని, చివరకు వాటిలో 11 మాత్రమే మిగులుతాయంటూ తనదైన హాస్యరస శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ శ్రేణులు తమ పార్టీకి మొన్నటి ఎన్నికల్లో వచ్చిన 11 సీట్లను హేళన చేస్తూనే పృథ్వీ ఈ వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వెంటనే పృథ్వీ క్షమాపణలు చెప్పాలని, అప్పటిదాకా లైలాను బాయికాట్ చేస్తామని శపథం చేశారు. ఈ క్రమంలో సినిమా హీరో విశ్వక్ సేన్ ఆ మరునాడే ప్రెస్ మీట్ పెట్టి మరీ క్షమాపణ చెప్పారు. అయినా కూడా వైసీపీ శ్రేణులు తగ్గకపోవడంతో చాలా మంది సలహాలతో శాంతించిన పృథ్వీ.. సారీ చెబుతూ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో తనదైన చమత్కారాన్ని రంగరించిన పృథ్వీ.. గోదావరి జిల్లాలో పుట్టిన వాడిగా వెటకారం తనకు వెన్నతో పెట్టిన విద్య అని చెప్పాడు. అయినా కూడా ఎవరి మనోభావాలు అయినా దెబ్బ తిని ఉంటే క్షమించండి అంటూ ఆయన వేడుకున్నాడు. ఇకపై ఈ వివాదాలను వదిలేద్దామని.. సినిమా వేదికల మీద రాజకీయాలు మాట్లాడనని తెలిపారు.

# నా దగ్గర వీడియో ప్రూఫ్‌లు ఉన్నాయి



గదర్ 2 సినిమా క్లైమాక్స్ విషయంలో దర్శకుడు అనిల్ శర్మ, నటి అమీషా పటేల్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. గదర్ ఏక్ ప్రేమ్ కథ కు సీక్వెల్ గా గదర్ 2 పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. ఈ చిత్రంలో సన్నీదేవోల్, అమీషా పటేల్ ప్రధాన పాత్రలు పోషించారు. గతేడాది విడుదలై మంచి విజయం అందుకున్న మూవీ గురించి నటి అమీషా పటేల్ ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నారు. సినిమా క్లైమాక్స్ ను తనకు మాట మాత్రం చెప్పకుండా దర్శకుడు మార్చేశారని అన్నారు. ఈ సినిమాలో అమీషా పటేల్ ప్రతి నాయకుడి పాత్ర (సకినానే) ను చంపాలని ముందుగా దర్శకుడు రాసుకున్నారని, అది తన కెంతో నచ్చిందన్నారు. కానీ షూటింగ్ కి వచ్చే సరికి దర్శకుడు అనిల్ సీన్ మార్చేశారని, ప్రతి నాయకుడి పాత్ర (చరణ్ జీత్) అనిల్ శర్మ కొడుకు ఉత్కర్ష్ శర్మ ను చంపేలా క్రియేట్ చేశారన్నారు. సినిమా స్టోరీ నరేషన్ కు సంబంధించికొన్ని వీడియోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# ఐపీఎల్ అభిమానులకు గుడ్ న్యూస్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ అంటే ఐపీఎల్ మార్చి 22వ తేదీ శనివారం నుంచి ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరగనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత ఛాంపియన్‌గా ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఇక్కడ టోర్నీలో మొదటి మ్యాచ్ ఆడేందుకు పూర్తి హక్కు ఉంది. కోల్‌కతా ఖఖ= సొంత నగరం, దాని హోమ్ గ్రౌండ్ కూడా కోల్‌కతా కావడమే విశేషం. ఖఖ=.. ఆూా 2025 ప్రారంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అంటే =జదీతో తలపడనుంది. ఐపీఎల్ 2025లో =జదీ కెప్టెన్‌గా రజత్ పాటిదార్ వ్యవహరిస్తారు. గతేడాది రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా తమ సొంతగడ్డపై తొలి మ్యాచ్ ఆడనుంది. మార్చి 23, ఆదివారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఇది మధ్యాహ్నం జరగనుంది. ఐపీఎల్ షెడ్యూల్‌పై గత కొన్ని రోజులుగా ఊహాగానాలు జరుగుతున్నప్పటికీ బీసీసీఐ మాత్రం అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించలేదు. అయితే, అనధికారికంగా బోర్డు కీలక మ్యాచ్‌ల తేదీలను జట్లతో పంచుకున్నట్లు తెలిసింది. మూలాల ప్రకారం.. ఫైనల్ మ్యాచ్‌కు మళ్లీ దాని పాత సంప్రదాయాన్ని అనుసరిస్తుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ నగరంలో జరగనుంది. జతీఅఎబఓఓ దీనిని నివేదించింది. ఇటువంటి పరిస్థితిలో ఆూా 2025 ఫైనల్ మే 25 ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరగనుంది. ఇదే సమయంలో ముంబైలో జనవరి 12న జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం) అనంతరం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మార్చి 23 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుందని సూచించగా, బీసీసీఐ తేదీలను స్వల్పంగా సవరించినట్లు తెలిసింది. మూలాల ప్రకారం.. శనివారం నుండి సీజన్‌ను ప్రారంభించడం బ్రాడ్‌కాస్టర్ల డిమాండ్. దీనికి బోర్డు కట్టుబడి ఉంది. ఒకటి రెండు రోజుల్లో పూర్తి షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. అహ్మదాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, లక్నో, ముల్లన్‌పూర్, ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్, జైపూర్, గౌహతి, ధర్మశాలలో కూడా ఈ ఏడాది ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. రాజస్థాన్ రాయల్స్ ఈశాన్య నగరాన్ని తమ రెండవ హోమ్ గ్రౌండ్‌గా ఎంచుకున్నందున గౌహతి ఆూా మ్యాచ్‌లో నేరుగా ఉంటుంది. రాజస్థాన్ జట్టు మార్చి 26, 30 తేదీల్లో గౌహతిలో ఆడనుంది. రెండు మ్యాచ్‌ల్లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్స్ తలపడాల్సి ఉంది. గత ఏడాది మాదిరిగానే పంజాబ్ కింగ్స్‌కి చెందిన కొన్ని హోమ్ మ్యాచ్‌లకు ధర్మశాల ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సీజన్‌లో ధర్మశాలకు మూడు మ్యాచ్‌లు రావచ్చు. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ హైదరాబాద్‌లో జరుగుతాయి. క్వాలిఫయర్ 2, ఫైనల్ కోల్‌కతాలో జరుగుతాయి.

# ఐశ్వర్య రాజేష్‌ను వేధించిన 'ఎక్స్'



ట్రెడిషనల్ హీరోయిన్‌గా ముద్ర పడ్డ ఐశ్వర్యా రాజేష్ లాంటి హీరోయిన్ల గురించి ఎఫైర్ రూమర్లు రావడం అరుదు. ఐశ్వర్య ఫలానా వ్యక్తిలో ప్రేమలో ఉందని కానీ.. 35 ఏళ్ల వయసు వచ్చినా.. పదేళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నా.. తన వ్యక్తిగత జీవితం గురించి ఎప్పుడూ పెద్దగా వార్తలు వచ్చింది లేదు. ఐతే ఇప్పుడు ఐశ్వర్యనే స్వయంగా తన ఒకప్పటి రిలేషన్‌షిప్ గురించి మాట్లాడి ఆశ్చర్యపరిచింది. తన మాజీ పార్ట్‌నర్ తనను వేధించిన విషయాన్ని ఆమె వెల్లడించింది. కెరీర్ ఆరంభంలో తాను ఒక వ్యక్తితో ప్రేమలో పడ్డట్లు ఆమె తెలిపింది. కానీ ఆ బంధం ఎక్కువ కాలం నిలబడలేదంది. "లవ్ బ్రేకప్ అయినపుడు వచ్చే బాధ అంటే నాకు చాలా భయం. నేను చాలా ఎమోషనల్. ప్రేమించే సమయం కంటే ప్రేమ లోంచి బయటికి వచ్చేందుకు నేను ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలో నేను ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నాను. సినిమాల్లోకి అడుగు పెట్టిన కొత్తలో ఒక వ్యక్తిని ఇష్టపడ్డాను. అతడి నుంచి వేధింపులు ఎదుర్కొన్నా. అంతకంటే ముందు కూడా ఒకసారి అలాంటి ప్రేమను చూశా. రిలేషన్‌షిప్‌లో ఇలా ఎందుకు జరుగుతుంది అని భయపడ్డా. ప్రస్తుతానికి ప్రశాంతంగా ఉన్నా. నా గత అనుభవాల వల్ల నేను మళ్లీ ప్రేమలో పడాలంటే ఎంతో ఆలోచిస్తున్నా" అని ఐశ్వర్య చెప్పింది. 'రెండుజళ్ళ సీత', 'ఆనంద భైరవి' లాంటి చిత్రాల్లో నటించిన దివంగత తెలుగు నటుడు రాజేష్ తనయురాలే ఐశ్వర్య. ఆమె చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు. ఆ తర్వాత కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. సినీ నేపథ్యం ఉన్నా సరే.. యుక్త వయసులో ఆమె కొన్ని పార్ట్ టైం ఉద్యోగాలు చేసింది. ఆ తర్వాత అనుకోకుండా సినిమాల్లోకి వచ్చింది. 'కాకా ముట్టై' సహా కొన్ని చిత్రాల్లో అద్భుతంగా నటించడంతో తన పేరు మార్మోగింది. ఇప్పుడు తమిళంతో పాటు తెలుగులోనూ ఆమె వరుస అవకాశాలందుకుంటోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' ఐశ్వర్య కెరీర్‌కు పెద్ద బ్రేక్ అనే చెప్పాలి.


# 'కన్నప్ప' కోసం అక్షయ్ రెండుసార్లు నో చెప్పినా..



ఈ వేసవిలో టాలీవుడ్ నుంచి రాబోతున్న ఏకైక భారీ చిత్రం.. కన్నప్ప. రాజా సాబ్, విశ్వంభర లాంటి పెద్ద సినిమాలు వేసవి బరి నుంచి తప్పుకున్నట్లు కనిపిస్తుండడంతో ప్రేక్షకుల దృష్టి 'కన్నప్ప' మీదికి మళ్లుతోంది. మామూలుగా మంచు విష్ణు సినిమా అంటే అంత హైప్ ఉండేది కాదు కానీ.. ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ లాంటి బిగ్ స్టార్స్ నటిస్తుండడం.. ఏకంగా వంద కోట్లకు పైగా బడ్జెట్లో సినిమా తెరకెక్కడం.. క్లాసిక్ మూవీ అయిన 'భక్త కన్నప్ప'కు మోడర్న్ అడాప్షన్ కావడంతో దీనిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రం కోసం విష్ణు ఇంతమంది పెద్ద స్టార్లను ఒప్పించడం విశేషమే. ఐతే మిగతా వాళ్ల సంగతేమో కానీ.. అక్షయ్ కుమార్‌ను శివుడి పాత్రకు ఒప్పించడానికి మాత్రం విష్ణు చాలానే కష్టపడ్డాడట. ఒక ఇంటర్వ్యూలో విష్ణు మాట్లాడుతూ.. అక్షయ్ 'కన్నప్ప'లో శివుడి పాత్రను రెండుసార్లు తిరస్కరించినట్లు వెల్లడించాడు. కానీ మూడో ప్రయత్నంలో ఒక పెద్ద డైరెక్టర్ ద్వారా రాయబారం నడిపి.. తన పాత్ర గురించి బలంగా చెప్పి ఒప్పించినట్లు విష్ణు తెలిపాడు. ఆ డైరెక్టర్ ఎవరన్నది విష్ణు వెల్లడించలేదు. ఈ తరానికి శివుడి పాత్ర గొప్పదనం గురించి చూపించడానికి మీరే సరైన వారని చెప్పి అక్షయ్‌ని ఒప్పించినట్లు విష్ణు తెలిపాడు. నిజానికి అక్షయ్ ఓకే కావడానికి ముందు ఈ సినిమాలో శివుడి పాత్రను ప్రభాస్ చేస్తాడని ముందు వార్తలు వచ్చాయి. ఐతే ప్రభాస్‌కు కథ చెప్పినపుడు తనకోసం శివుడి పాత్రనే దృష్టిలో ఉంచుకున్నప్పటికీ అతడికి వేరే పాత్ర నచ్చి తాను ఎంచుకున్నాడని విష్ణు గతంలో చెప్పాడు. ఆ పాత్ర గురించి సస్పెన్స్ ఇటీవలే వీడింది. రుద్ర అనే శివుడి దూత పాత్రను ప్రభాస్ ఇందులో పోషించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 25న 'కన్నప్ప' ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.

# ప్రభాస్ మూవీలో బాలీవుడ్ లెజెండ్

మాసీవ్ బ్లాక్‌బస్టర్స్ సలార్, కల్కి 2898 ఏడి తర్వాత రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడితో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్ట్ చేస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా స్టూడియో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం లార్జర్ దెన్ లైఫ్ ఎలిమెంట్స్ తో విజువల్ వండర్ గా ఉండబోతోంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్ చాలా ముఖ్యమైన పాత్ర కోసం ఎంపికయ్యారు. ఈ వార్తను ఆయన స్వయంగా షేర్ చేశారు. గొప్ప పాత్రలు చేయడంలో పేరుపొందిన అనుపమ్, ఈ సినిమా స్క్రిప్ట్‌ను 'అద్భుతం' అని అన్నారు. ప్రభాస్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవడానికి ఉత్సాహంగా వున్నారు. దర్శకుడు హను రాఘవపూడి ప్రతిభను కూడా ఆయన ప్రశంసించారు.



"ఇండియన్ సినిమా బాహుబలి ప్రభాస్ తో నా 544వ చిత్రాన్ని ప్రకటించినందుకు ఆనందంగా ఉంది. ఈ చిత్రానికి అద్భుతమైన ప్రతిభావంతులైన హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీమూవీ మేకర్స్ అద్భుతంగా నిర్మిస్తున్నారు"అని అనుపేమ్ ఖేర్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ చిత్రం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్‌ల ఫస్ట్ కొలాబరేషన్. 1940 హిస్టారికల్ ఫిక్షన్ బ్యాక్ డ్రాప్‌లో మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి పోరాటం చేసే ఓ యోధుడి కథగా ఈ సినిమా ఉండబోతోంది. ఇమాన్వి ఈ చిత్రంలో ప్రభాస్ సరసన హీరోయిన్ గా నటిస్తుండగా, వెటరన్ యాక్టర్స్ మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవీన్ యెర్నేని , వై రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.

# మూడో భారతీయుడుకి ద్వారాలు

కమల్ హాసన్ కెరీర్ లోనే అత్యంత దారుణమైన డిజాస్టర్ గా మిగిలిన సినిమాల్లో భారతీయుడు 2 ఒకటి. ఎప్పుడో పాతికేళ్ల క్రితం వచ్చిన క్లాసిక్ బ్లాక్ బస్టర్ కి సీక్వెల్ తీయాలనే ఆలోచనతో దర్శకుడు శంకర్ రాసుకున్న అత్తెసరు కథ కథనాలు సూపర్ ఫ్లాప్ ని చేతికిచ్చాయి. అప్పటి నుంచి మూడో భాగం వస్తుందా రాదానే అనుమానాలు అభిమానుల్లో బలంగా ఉన్నాయి.గేమ్ ఛేంజర్ రిలీజ్ కాగానే దీని పనులు మొదలుపెడతానని శంకర్ పలు ఇంటర్వ్యూలలో చెప్పారు ఫ్యాన్స్ అయితే పెద్దగా నమ్మకం పెట్టుకోలేదు. తాజాగా ఇండియన్ 3ని బయటికి తీసుకొచ్చేందుకు లైకా నడుం బిగించిందని సమాచారం.అందులో భాగంగా సెకండ్ పార్ట్ ఆడియో లో మాత్రమే ఉండి సినిమాలో లేని పారా పాటను వీడియో రూపంలో ఇండియన్ 3 విజువల్స్ ని పొందుపరిచి విడుదల చేశారు. ఇది చూస్తే కొంత సానుకూల అభిప్రాయం కలగడం ఖాయం. అసలు కథంతా థర్డ్ పార్ట్ లోనే ఉంది.కేవలం బ్రాండ్ ని క్యాష్ చేసుకోవాలనే అత్యాశతో సాగదీయడంతో అక్కర్లేని రెండో భాగం జనాలను విసిగించింది. అయితే ఎంత కాదనుకున్నా ఇది కమల్ మూవీ కాబట్టి ప్రమోషన్లు చేస్తే జనాన్ని థియేటర్లకు రప్పించే ప్రయత్నం చేయొచ్చు. అందులోనూ స్వతంత్ర పోరాటానికి ముందు సేనాపతి అసలు ఫ్లాష్ బ్యాక్ మొత్తం ఇందులోనే ఉంది. దీనికన్నా ముందు మణిరత్నం థగ్ లైఫ్ విడుదలయ్యాకే ఇండియన్ 3 వదలాలనేది లైకా ఆలోచనగా చెన్నై టాక్. ఎలాగూ థగ్ లైఫ్ మీద పాజిటివ్ వైబ్స్ చాలా ఉన్నాయి. క్రేజ్ కూడా భారీ ఎత్తున నెలకొంది. అది కనక హిట్ అయితే తర్వాత కమల్ మూవీ ఏదైనా ఆటోమేటిక్ గా బజ్ వస్తుంది. అందుకే సారా పాటలో కొత్త సీన్ల తాలూకు క్లిప్పులు కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నారు. కాజల్ అగర్వాల్ పాత్ర ఇక్కడే కీలకం కానుంది. అయినా కమల్ లాంటి సీనియర్ స్టార్ కు ఇలాంటి పరిస్థితి రావడం విచిత్రమే. అన్నట్టు ఇండియన్ 3 నేరుగా ఓటిటిలో వస్తుందనే ప్రచారం వట్టిదేనట. థియేటర్ రిలీజ్ కే ప్లాన్ చేస్తున్నారు.